6

# యేసు (ప్రభువు) నిర్మించిన సంఘం

ఒక వ్యక్తి బాప్తిస్మం పొందినప్పుడు, ప్రభువు అతనిని సంఘంతో చేర్చుతాడనే సంగతిని అపొ. 2నుండి మనం నేర్చుకున్నాం. అదే సత్యాన్ని బోధించే మరో లేఖన భాగం 1 కొరింథీ. 12:13, అందులో, "మన మందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమని" చెప్పబడింది. "శరీరము" అనే పదం సంఘాన్ని సూచిస్తున్నట్టు మనం చూడబోతాం.

ఇంతకు నిజంగా సంఘమంటే ఏంటి? "సంఘం" అనే పదం వినగానే అనేకమంది జనులు ఏదో ఒక మత శాఖను గూర్చి తలంచుతూ ఉంటారు. ఈ పఠన సమయంలో నీకు చేతనైనంతమట్టుకు మానవ నిర్మితమైన మత సంస్థను నీ మనస్సులోనుండి దూరంగా ఉంచుకో. క్రీస్తు నిర్మించిన సంఘం మీద మన దృష్టిని కేంద్రీకరించుదాం (మత్తయి 16:18).

## "సంఘం" అనే పదానికి అర్థమేమి?

"సంఘము" అనే పదం *ekklesia* అనే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది. *Ekklesia*[1] అనే గ్రీకు పదం (*kaleo*) "పిలుపు" అనే పదం (*ek*) "బయటకు" అనే విశేషణముతో చేర్చబడిన సంయుక్త అక్షరమైయుంది. *Ekklesia*కు అక్షరార్థంగా "బయటకు పిలువబడిన [వారు]." మత సంబంధం కాని లోకంలో ఏ జనుల కూడికనైనను సూచించడానికైనా ఈ పదం ఉపయోగింపబడింది,[2] కాని ప్రభువు దీనిని ఒక ప్రత్యేకమైన పదంగా చేశాడు. తాను నిర్మించిన సంఘాన్ని పేర్కొనడానికి దానిని ఉపయోగించినప్పుడు, లోకంలోనుండి "వెలుపలికి పిలువబడి," ప్రభువైన యేసుతో నూతన బాంధవ్యానికి పిలువబడినవారిని ఆ పదం సూచిస్తుంది.[3]

క్రొత్త నిబంధనలో కనీసం మూడు అర్థాలతో "సంఘం" అనే పదం వినియోగింప బడింది:

- "ఈ బండమీద నా సంఘమును కట్టుదును" అని ఆయన అన్నప్పుడు, సార్వత్రికమైన భావంతో ప్రభువు దానిని ఉపయోగించాడు (మత్తయి 16:18). సంఘము సార్వత్రికమైనదిగా సూచింపబడినప్పుడు, ఏకవచనంగా మాత్రమే అది ఎల్లవేళల ఉపయోగింపబడింది.[4] బాప్తిస్మం పొందినవారిని ప్రభువు చేర్చే సంఘం యిది.
- స్థానికమైన అర్థంతో స్థానిక సంఘాన్ని సూచించడానికి కూడా ఎక్లేషియా అనేపదం ఉపయోగించబడింది. ఈ రూపంలో "గలతీయ సంఘములు" "ఆసియాలోని సంఘములు" అనే వాటిని మనం చదువుతాం (1 కొరింథీ.

16:1, 19). ఒకడు బాప్తిస్మం పొందినప్పుడు, అతడు సార్వత్రిక సంఘంలో సభ్యుడౌతాడు కాని, ఒక స్థానిక సంఘం యొక్క పని, ఆరాధనలో అతడు భాగమైయుండడం అవసరం.[5]

- అప్పుడప్పుడు, కూడికను – ఆరాధన కొరకు కూడిన క్రైస్తవ కూడికను సూచించడానికి క్రొత్త నిబంధన *ekklesia* అనే పదాన్ని వాడింది.[6] ఉదాహరణకు, 1 కొరింథీ. 14:19లో "సంఘములో" ఉపదేశించడాన్ని పౌలు మాట్లాడినప్పుడు, స్థానిక సంఘ కూడికలోని ఉపదేశాన్ని గూర్చి అతడు సూచిస్తున్నాడు (ఆ అధ్యాయంలో 23వ వచనం చదువు; 1 కొరింథీ. 11:18ని కూడా చదువు).

## సంఘమంటే ఏంటి?

"అదిగో చర్చి" లేక "అది నా (సంఘం) చర్చ్" అని తరచుగా ఒక కట్టడాన్ని చూపి జనులు చెప్పుతూ ఉంటారు. ఇంతవరకు మనం చెప్పినదానినుండి, సంఘము (చర్చ్) ఒక కట్టడం కాదని తేటబడింది.[7] "సంఘము (చర్చ్) అనేది ఎన్నడూ ఒక స్థలం కాదు, కాని ఎల్లప్పుడును జనులే"యని ఒకడన్నాడు.

మన పఠనంలో (చర్చ్) "సంఘ"మనే పదాన్ని తరచుగా వాడుతూ ఉంటాను. నేను అలా చేసినప్పుడు, ప్రభువైన యేసు రక్తమువలన రక్షింపబడినవారిని సూచిస్తూ ఉంటాను.

## సంఘము = రక్షింపబడినవారు

రక్షింపబడినవారేనట గాని, ఏ సంఘంలో సభ్యులు కారని కొందరు నమ్ముతారు. వారు రక్షింపబడినవారే అయ్యుంటే, వారు సంఘంలో సభ్యులైయుంటారు, ఎందుకంటే, రక్షింపబడినవారిని ప్రభువు సంఘముతో చేర్చుతున్నట్టు మనం ముందుగానే చూచాం (అపొ. 2:47; KJV).[8] రక్షింపబడినవారినందరిని ప్రభువే సంఘంలో చేర్చుతున్నందున, సంఘానికి వెలుపల రక్షింపబడినవారెవ్వరును లేరు.

ఈ సత్యము క్రొత్త నిబంధన అంతటిలో బోధించబడుతుంది. "ప్రభువు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును[9] కాయుడని" పెద్దల సమూహానికి పౌలు తెలిపాడు (అపొ. 20:28). క్రీస్తు అందరికొరకు మృతిపొందినా (2 కొరింథీ. 5:14, 15), ఆయన మరణం యొక్క మేలులను పొందేవారు ఆయన చిత్తానికి లోబరచు కొన్నవారు మాత్రమే. నిజంగా ఆయన రక్తంచే "కొనబడినవారు" ఆయన సంఘంగా ఉన్నవారే.

ఎఫెసీ. 5:23, 25లో పౌలు యిలా వ్రాశాడు, "క్రీస్తు సంఘమునకు శిరస్సైయు(న్నాడు). … క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు. క్రీస్తు సంఘమును ప్రేమించి … దాని కొరకు తన్ను తాను అర్పించుకొనెను." నీవు నేను రక్షింపబడగోరి ఉన్నట్టయితే, క్రీస్తు ప్రేమించిన ఆ సంఘములో మనం భాగమైయుండాలి. క్రీస్తు దేనికొరకు తన్ను

తాను అర్పించుకున్నాడో దానిలో మనం భాగమైయుండాలి. క్రీస్తు ప్రభువు దేనిని రక్షిస్తాడో దానిలో మనం భాగమైయుండాలి. మరో విధంగా చెప్పాలంటే, "ప్రభువు సంఘంలో" మనం భాగమైయుండాలి.

## ఆ జనులు ఏమని పిలువబడ్డారు?

క్రొత్త నిబంధనలో, దేవుని ప్రజలకు పెట్టబడిన సాధారణమైన పేరు "సంఘము" అనేదే, అయితే యింకా యితర పదాలు కూడా ఉపయోగించబడ్డాయి.[10] సంఘం అనేదాన్ని మనం గ్రహించడానికి అనువుగా ప్రతి ఒక్కటియు సహాయపడతాయి.

### శరీరము

కొన్నిసార్లు సంఘము "శరీరమని" పిలువబడింది. దేవుడు "సమస్తమును ఆయన (క్రీస్తు) పాదముల క్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది" అని పౌలు ఎఫెసీ. 1:22, 23ల్లో తెలిపాడు.[11]

## సంఘము = శరీరం

"సంఘమను శరీరమునకు ఆయనే శిరస్సు" అని కొలస్సీ. 1:18లో పౌలు వ్రాశాడు.[12]

## శరీరము = సంఘం

కొన్ని విషయాలలో, సంఘము మానవ దేహంలా ఉన్నట్టు "శరీరము" అనే పదం తెలుపుతోంది. క్రీస్తు శరీరమునకు శిరస్సైయున్నాడు (ఎఫెసీ. 1:22, 23; కొలస్సీ. 1:18), మరియు క్రైస్తవులు ఆ శరీరమునకు వ్యక్తిగతమైన అవయవములైయున్నారు (రోమా 12:4, 5; 1 కొరింథీ. 12:12, 18–27). మానవ దేహానికి అనేక అవయవాలున్నాయి (చేతులు, కాళ్లు, వగైరాలు), వాటిలో ప్రతిదానికి వ్యత్యాసమైన పని ఉంటుంది. అదే విధంగా, క్రీస్తు శరీరానికి అనేక అవయవాలున్నాయి. వాటిలో ప్రతిదానికి ఒక ప్రత్యేకమైన పని ఉంది మరియు వాటిలో ప్రతిదీ ప్రముఖమైనదే.

### రాజ్యము

సంఘము "రాజ్య"మని పిలువబడింది. "ఈ బండమీద నా సంఘమును కట్టుదును" అని ప్రభువు అన్న తరువాత, ఆయన పేతురుతో యిలా తెలిపాడు, "పరలోకరాజ్యము యొక్క తాళపుచెవులు నీ కిచ్చెదను"[13] (మత్తయి 16:18, 19ఎ). "సంఘము," "రాజ్యము" అనే పదాలు ఒకదానికి మారుగా మరొకటిని ప్రభువు వాడారు.

## సంఘము = రాజ్యం

దేవుడు, "అంధకార సంబంధమైన అధికారములోనుండి మనలను విడుదల చేసి

తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను" అని పౌలు కొలొస్సయి సంఘానికి తెలిపాడు (కొలస్సీ. 1:13).

సంఘముగా ఉన్నవారు రాజైన యేసుకు లోబడినవారైయున్నట్టు "రాజ్యము" అనే పదం మనకు తెలుపుతుంది. పరలోకమందలి తన సింహాసనముపైనుండి ప్రభువైన యేసు తన పరిపాలనను కొనసాగిస్తున్నారు (అపొ. 2:29–36), మరియు "తన శత్రువులనందరిని తన పాదములక్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయు చుండవలెను. కడపట నశింపజేయబడు శత్రువు మరణము" (1 కొరింథీ. 15:25, 26).

**కుటుంబము**

సంఘానికి ఉపయోగింపబడే వాటిలో నాకు ప్రియమైన పదం దేవుని "కుటుంబం" అనేది. "దేవుని మందిరములో (యింటిలో), అనగా జీవముగల దేవుని సంఘములో" జనులేలాగు ప్రవర్తింపవలెనో అది తిమోతికి తెలియాలని పౌలు చెప్పాడు (1 తిమోతి 3:15).[14] ఈ లేఖన భాగంలో "యింటివారనేదానికి" "కుటుంబం" అని అర్థం.[15] "దేవుని కుటుంబంలో నీవు ఏలాగు ప్రవర్తించవలెనో అది నీకు తెలియాలి" అని హ్యూగో మెక్కార్డ్ అనే పాండిత్యంగల నా స్నేహితుడు తర్జుమా చేశాడు.[16]

## సంఘం = కుటుంబం

ఆత్మసంబంధమైన ఈ కుటుంబంలో, దేవుడు తండ్రి (మత్తయి 6:9), ప్రభువైన యేసు జ్యేష్ఠుడైన సహోదరుడు (హెబ్రీ. 2:11, 12), మరియు క్రైస్తవులు అక్క చెల్లెండ్రు, అన్నదమ్ములై యున్నారు (యాకోబు 2:15). భౌతికమైన నా కుటుంబము నాకు ప్రశస్తమైనది, అయితే దేవుని కుటుంబము యింకను ప్రశస్తమైనదై ఉంది.

"సంఘము," "శరీరము," "రాజ్యము," మరియు "కుటుంబము"లనేవి పర్యాయ పదాలు కావు; అయితే, ఒకే జనుల సముదాయాన్ని ఆయా విధాలుగా చూచే మార్గాలై ఉన్నాయి. దీన్ని ఉదహరింపనిద్దాం: నేను ఒక "తండ్రిని," "భర్తను," "కుమారుడను," మరియు "సహోదరుడను." తండ్రి, భర్త, కుమారుడు, సహోదరుడు అనే పదాలు పర్యాయ పదాలు కావు. అలాగే సంఘాన్ని సూచించడానికి ఉపయోగింపబడిన నాల్గు పదాలు ఆయా ఆత్మసంబంధమైన బాంధవ్యాలను తెలియజేస్తున్నాయి:

- లోకానికి సంబంధించి, క్రైస్తవులు సంఘమైయున్నారు – లోకంలోనుండి క్రీస్తులోనికి పిలువబడినవారు.
- ఒకరితోనొకరికి గల సంబంధాన్ని బట్టి, సంఘము శరీరమైయుంది: సభ్యులు ఏకముగా పని చేయవలసినవారై ఉన్నారు. ఒకరికొకరు అక్కరగలవారై ఉండాలి.
- ప్రభువుతో ఉన్న సంబంధాన్ని బట్టి, సంఘ సభ్యులు ఆయన రాజ్యమై యున్నారు – ఆయనకు తమ హృదయాలను, జీవితాలను వారు సమర్పించినవారై ఉన్నారు.

- దేవునితో ఉన్న సంబంధాన్ని బట్టి, క్రైస్తవులు ఆయన కుటుంబమై యున్నారు, ఆయనకు ప్రియమైన పిల్లలైయున్నారు.

## ముగింపు

మనం చదివిన దానిని బట్టి, ప్రభువు సంఘంలో సభ్యుడై యుండడం ప్రాముఖ్య మైనదని తేటపడుతుంది. మనం రక్షింపబడకోరినట్లయితే, ప్రభువు సంఘంలో సభ్యుడై యుండడం తప్పనిసరి. అప్పుడు ప్రాముఖ్యమైన ప్రశ్న ఏమంటే, "నీవు ఆయన సంఘంలో సభ్యుడవైయున్నావా?"

---

సూచనలు

[1]"Ecclesiastical" అనే పదాలవంటి వాటిలో గ్రీకు ప్రతిబింబింపబడుతుంది. [2]ఇది ఈ భావనతో అపొ. 19:30, 32, 33, 39, 41ల్లో ఉపయోగింపబడింది. [3]మనం సువార్తద్వారా పిలువబడ్డాం (2 థెస్స. 2:14), ఆ పిలుపుకు విశ్వాసంతో కూడిన విధేయతతో స్పందించాలి. [4]"శరీరమొక్కటే"యని ఎఫెసీ. 4:4 అంటుంది. ఆ శరీరము సంఘమేనని తరువాత పాఠంలో చదువుతాం (ఎఫెసీ. 1:22, 23). [5]క్రొత్త నిబంధన పత్రికలు సంఘమంతటికి సంబంధించినవైయున్నా, అవి స్థానిక సంఘాలకు వ్రాయబడ్డాయి. సార్వత్రిక సంఘం యొక్క ఆచరణ యోగ్యమైన ఎరుకబడడం స్థానిక సంఘాల ద్వారానే. [6]"సంఘానికి వెళ్లడం" అనేది లేఖనానుసారంగా ఉపయోగింపగల ఒకే మార్గం – దేవుని ఆరాధించడానికి గాను పరిశుద్ధులతో కూడ వెళ్లడం అనే అర్థంతోనే. [7]సంఘము తన పనిని జరిగించుకొనడానికి చర్చ్ బిల్డింగ్ ఒక సాధనంగా ఉపయోగపడేదే గాని, ఆ బిల్డింగే చర్చ్ కాదు. [8]ఈ ప్రచురణలో అపొ. 2:38, 41, 47 మీదనున్న నోట్సు చూడు. [9]తన స్వరక్తంతో సంఘాన్ని కొన్నది క్రీస్తు ప్రభువు. ఆయన కుమారుడైన దేవుడు. [10]రాజ్యమును గూర్చిన ప్రభువు యొక్క ఉపమానాలు/సంఘము పొలమునకును, ద్రాక్ష తోటకును, ఎరుకైన యితర సంగతులకు అది పోల్చబడింది. ఆ పదాల జాబితా పెంచుకొంటూ పోవచ్చు.

[11]ఒత్తి పలకడం నాది. [12]ఒత్తి పలకడం నాది. [13]"రాజ్యపు తాళపుచెవులు" యిస్తానని ప్రభువు పేతురునకు చేసిన వాగ్దానం, మిగిలిన అపొస్తలుల కంటే పేతురును ప్రాముఖ్యమైన వానిగా చేశాడని అర్థం కాదు. ప్రభువు ఎవరో గుర్తించి తొలిగా తెలిపినందుకు యిది అవకాశం యివ్వబడింది (అపొ. 2:14–41). "తాళపు చెవులు" తొలిగా ఉపయోగించి జనులకు రాజ్య (సంఘం) ప్రవేశం పేతురు కల్పించాడు, కేవలం అతడు మాత్రమే కాదు (ఉదాహరణకొరకు; అపొ. 22:16 చూడు). [14]దేవుని యింటివారిని సూచించే యితర లేఖన భాగాలు ఎఫెసీ. 2:19 మరియు 1 పేతురు 4:17. [15]పెద్ద యొక్క యింటివారికిని (కుటుంబానికి) మరియు దేవుని యింటివారికిని (దేవుని కుటుంబం, సంఘం) పోలిక చూపబడింది (1 తిమోతి 3:4, 5, 15లను చూడు). [16]Hugo McCord, *McCord's New Testament Translation of the Everlasting Gospel* (Henderson, Tenn.: Freed-Hardeman College, 1988), 205.